UNIT VII

Lesson 39

మీ తమ్ముడు పరీక్ష పాసయ్యాడా?		HAS YOUR BROTHER PASSED THE EXAMINATION?
విమల	: కమలా! నీ దగ్గర సైన్సు పుస్తకం ఉందా?	Kamala! Do you have science book?
కమల	: ఉంది. అది లైబ్రరీది. ఎందుకు?	I have. That is from the library. Why?
విమల	: నా పుస్తకం ఎవరో తీసుకున్నారు. ఎవరికి ఇచ్చానో గుర్తురావటం లేదు. ఒకసారి ఆ పుస్తకం ఇస్తావా?	Somebody took my book. I am not able to remember to whom I gave it. Can you give me that book once?
కమల	: ఇంకా నేను చదవటం పూర్తి కాలేదు. సగం అయింది. ఇవ్వాళ కొంత అవుతుంది.	I didn't finish reading it yet. Only half of it is finished. I can finish a little more today.

విమల	: రోజుకు ఎన్ని పేజీలు చదువుతు–న్నావు?	How many pages do you read a day?
కమల	: పది. అంతకంటే ఎక్కువ కావటం లేదు.	Ten. It is not possible (to read) more.
విమల	: ఎనిమిదో తారీకు పరీక్ష ఉంది. ఈ విషయం నీకు గుర్తుందా?	There is an examination on the eighth. Do you remember it?
కమల	: ఎందుకు గుర్తులేదు?	Why don't I remember it?
విమల	: మరి నేను గూడా చదవాలి గదా! నువ్వు అంత మెల్లగా చదివితే పూర్తికావటం కష్టం. నేను తొందరగా చదువుతాను ఇవ్వు. మళ్ళీ మూడు రోజుల్లో ఇస్తాను.	Then I should also read. Shouldn't I? if you read so slow it will be difficult to finish that book. I read fast. Give me. I will return it in three days.
కమల	: నేను ఈ రాత్రికి పూర్తి చేస్తాను.	I will complete this night.
విమల	: పూర్తి కాకపోతే?	If it isn't completed?
కమల	: అవుతుంది అంటున్నాను గదా!	I say, it will be completed.
విమల	: తక్కిన పనులు మానెయ్యి!	Give up the other tasks.
కమల	: మానేస్తాను. ఇది చదవటం పూర్తి చేస్తాను. ఈ పుస్తకం అయితేనే ఇంకొక పనికి వెళ్తాను.	I will. I will finsih reading this. After I complete this book only, I take up some other work.

విమల	: మీ తమ్ముడికి పరీక్షలు గదా! బాగా చదువుతున్నాడా? ఈ సంవత్సరం పాసు అవుతాడు అనుకుంటాను.	Your brother has exams. Hasn't he? Is he studying well? I hope he will pass this year.
కమల	: అసలు చదవటంలేదు. వాడు ఈ సంవత్సరం గూడా పాసు కాడు.	He is not at all studying. He will not pass this year also.

DRILLS

a. Build-up drill

కాలేదు.	కష్టం.
పూర్తికాలేదు.	కావటం కష్టం.
చదవటం పూర్తి కాలేదు.	పూర్తి కావటం కష్టం.
పుస్తకం చదవటం పూర్తి కాలేదు.	చదివితే పూర్తి కావటం కష్టం.
నేను పుస్తకం చదవటం పూర్తి కాలేదు.	మెల్లగా చదివితే పూర్తి కావటం కష్టం.
ఇంకా నేను పుస్తకం చదవటం పూర్తి కాలేదు.	అంత మెల్లగా చదివితే పూర్తి కావటం కష్టం.

వెళ్తాను.
పనికి వెళ్తాను.
ఇంకొక పనికి వెళ్తాను.
అయితేనే ఇంకొక పనికి వెళ్తాను.
పూర్తి అయితేనే ఇంకొక పనికి వెళ్తాను.
చదవటం పూర్తి అయితేనే ఇంకొక పనికి వెళ్తాను.
పుస్తకం చదవటం పూర్తి అయితేనే ఇంకొక పనికి వెళ్తాను.
ఈ పుస్తకం చదవటం పూర్తి అయితేనే ఇంకొక పనికి వెళ్తాను.

గుర్తు రావటం లేదు.
ఎవరికి యిచ్చానో గుర్తు రావటం లేదు.
పుస్తకం ఎవరికి యిచ్చానో గుర్తు రావటంలేదు.
నా పుస్తకం ఎవరికి యిచ్చానో గుర్తు రావటం లేదు.

b. Substitution drill

Model (i)

శర్మ అన్నం తినటంలేదు. (వండు)
శర్మ అన్నం వండటంలేదు.

1. పాఠం గుర్తురావటం లేదు. (పూర్తికా)
2. రెండు సంవత్సరాలనించి అతను చదవటం లేదు. (పాసుకా)
3. నాకు శర్మ అడ్రసు గుర్తురావటం లేదు.(గుర్తుండు)
4. అతను పనిని పూర్తి చెయ్యటం లేదు. (మానెయ్యి)

Model (ii)

రవి లెక్చరర్ కాడు.
సరళ
సరళ లెక్చరర్ కాదు.
నేను
మనం
మేం
మీరు
వాళ్లు
నువ్వు

c. Response drill

Model శర్మా! నువ్వు పుస్తకం చదవటం అయిందా?
ఇంకా కాలేదు.

1. శారదా! మీ అన్నయ్య పాసు అయ్యాడా?
2. శర్మ కాలేజీకి రావటం మానేశాడా?
3. సుగుణా! ఇప్పుడు టైము ఒంటిగంట అయిందా?
4. నీ పని పూర్తి అయిందా?
5. నా పేరు నీకు గుర్తొచ్చిందా?

d. Conversation drill

Model (i) అరుణ : పని పూర్తి కావటం కష్టం అనుకుంటాను.
సుగుణ : ఎందుకు పూర్తికాదు?

1. రమ : నాకు ఆ విషయం గుర్తుండటం కష్టం అనుకుంటాను.
   శ్రీధర్ : ....
2. రవి : శర్మ ఈ ప్రయాణం మానెయ్యటం కష్టం అనుకుంటాను.
   సుజాత : ....
3. అరుణ : అతను పాసుకావటం కష్టం అనుకుంటాను.
   సుగుణ : ....

Model (ii) రవి : ఇవ్వేళ కమల ఈ పని పూర్తి చేస్తుంది.
శర్మ : చెయ్యకపోతే?
రవి : చేస్తుంది అంటున్నాను గదా!

1. విమల : మీ ఇంటి నెంబరు నాకు గుర్తుంటుంది.
   మోహన్ : ....
   విమల : ....
2. పాపారావు : సోమవారం శ్రీధర్ పని మానేస్తాడు.
   వెంకటేశ్వర్లు : ....
   పాపారావు : ....
3. గోపి : ఈ సంవత్సరం వాడు పాసు అవుతాడు.
   రమ : ....
   గోపి : ....
4. సుగుణ : ఇవ్వేళ ఈ పని పూర్తి అవుతుంది.
   లక్ష్మి : ....
   సుగుణ : ....

EXERCISES

a. Answer the following questions as shown in the model.

Model (i) నేను మంత్రిని అయ్యానా?
నువ్వు మంత్రివి కాలేదు; కావు.

1. సరళ పని చెయ్యటం మానేసిందా?
2. ఇవ్వాళ గోపాలరావు పని పూర్తి అయిందా?
3. మీరు లెక్చరర్ అయ్యారా?
4. వాళ్ళు మంత్రులు అయ్యారా?
5. నేను ప్రిన్సిపాల్ని అయ్యానా?

b. Fill up the blanks with the negative conditional form of the verb given in the parentheses.

Model శర్మ ఇక్కడికి .... (రా) కష్టం.
శర్మ ఇక్కడికి రాకపోతే కష్టం.

1. నీకు శర్మ అడ్రసు .... (గుర్తుండు) రవిని అడుగు.
2. నువ్వు అతనితో మాట్లాడటం .... (మానెయ్యి) నేను నీతో మాట్లాడను.
3. నువ్వు డాక్టర్వి .... (కా) బాగుండదు.
4. ఈ పని .... (పూర్తికా) ఇంకొక పనికి పోకు.
5. ఇప్పుడు టైము ఆరు .... (కా) రైలు రాదు.

c. Make your own sentences using the imperative, present negative and negative conditional forms of the following verbs.

1. మానెయ్యి　　2. కా　　3. పాసుకా

d. Answer the following questions based on the text of the lesson.

1. కమల పుస్తకం చదవటం పూర్తి అయిందా?
2. విమల పుస్తకం ఎవరు తీసుకున్నారో గుర్తున్నదా?
3. కమల పుస్తకం చదవటం పూర్తి చెయ్యటానికి ఏం చెయ్యాలనుకుంటున్నది?
4. కమల పుస్తకం చదవటం పూర్తి అయిందా?

e. Combine the following.

ఎలా	+	అయ్యా?	=	....	ఎట్లా	+	ఐనా	=	....
ఎవరితో	+	ఐనా	=	....	ఏగదిలో	+	ఐనా	=	....

VOCABULARY

లైబ్రరీ	library	గుర్తుండు	remember
గుర్తురా	be recollected, be recalled	మానెయ్యి	give up

GRAMMAR NOTES

39.1. In this lesson some more forms of the verb –కా *-kā* are introduced. In lesson 37 the imperative, present tense, past tense, future tense, hortative and conditional forms of this verb were introduced. (37.2; 37.4)

పాసుకా–వటం *pāsukā-vaṭam*	'passing' (gerund) (25.1.1)
పూర్తికా–వటం–లేదు *pūrtikā-vaṭaM-lēdu*	'It is not finishing.' (25.3; 25.1.1)

పూర్తికా–అ–లేదు	→	పూర్తికాలేదు	'It was not finished.'(29.2; 29.1; 3.13.1)
pūrtikā-a-lēdu	→	*pūrtikālēdu*	
పూర్తికా–అకపోతే	→	పూర్తికాకపోతే	'if it is not finished' (32.3; 3.13.1)
pūrtikā-akapōtē	→	*pūrtikākapōtē*	
పాసుకా–అ–డు	→	పాసుకాడు	'He will not pass.' (27.1; 3.13.1)
pāsukā-a-ḍu	→	*pāsukāḍu.*	

39.2. ఉండు *uMḍu*, which is the final element in the compound verbs like గుర్తుండు *gurtuMḍu* (గుర్తు + ఉండు *gurtu+uMḍu*) 'be remembered' behaves like the main verb ఉండు *uMḍu* (23.2; 26.6; 28.7; 28.7.1) 'to be; to exist'.

నాకు గుర్తుంది/గర్తున్నది.	'I remember (it).'
nāku gurtuMdi/gurtunnadi.	
నాకు గుర్తు లేదు. (7.2)	'I don't remember (it).
nāku gurtulēdu.	
నువ్వు నాకు గుర్తుంటావు.	'I will remember you.'
nuvvu nāku gurtuMtāvu.	
వాళ్ళు నాకు గుర్తుండరు. (27.1.1)	'I will not remember them.'
vāḷḷu nāku gurtuMḍaru.	

39.3. Notice the use of the emphatic marker ఏ *-ē* (3.3; 8.15.2) in sentences like the following involving emphatic conditional.

ఈ పని పూర్తి అయితేనే* ఇంకొక పనికి వెళ్తాను. 'I will go to another work only
ī pani pūrti ayitēnē iMkoka paniki veḷtānu.* if I complete this work.'
నువ్వు వస్తేనే* నేను మాట్లాడ్తాను. 'I will speak only if you come.'
nuvvu vastēnē nēnu māṭlāḍtānu.*

అయితే	+	ఏ	→	అయితేనే	'only if it is over/done'
ayitē	+	*ē*	→	*ayitē-n-ē*	
వస్తే	+	ఏ	→	వస్తేనే (8.15.2)	'only if come(s)'
vastē	+	*ē*	→	*vastē-n-ē*	